TGTEL/25/A0348

# సందేశం టైమ్స్


జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 35 | 27-6-2025 శుక్రవారం | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



## ఐఎస్ఎస్‌లోకి శుభాన్షు



2 లో

# డ్రగ్స్ కట్టడికి ఈగల్

## యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇకపై ఈగల్.. ఎక్కడ గంజాయి పండించినా గద్దలా పట్టేస్తాం

స్కూల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యంపైనా కేసు..

పాఠశాలల్లో మానసిక నిపుణుల్ని నియమించాలి

పాత్రలు కాదు... హీరోల కష్టం ఆదర్శం కావాలి..

క్రీడల్లో రాణించే వారికి రాజకీయాల్లో స్పెషల్ కోటా

డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్.. డ్రగ్స్ తీసుకుంటే సినీ ఇండస్ట్రీ నుంచి బహిష్కరణ: దిల్ రాజు

హైదరాబాద్, (సందేశం టైమ్స్) జూన్ 26:మాదక ద్రవ్యాలు రాష్ట్ర సరిహద్దులు దాటి లోనికి రాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు అవసరమైతే రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లాలని పోలీసులకు చెప్పామన్నారు. కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కట్టడి బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో(టీజీ న్యాబ్)ను ఇక నుంచి ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. విద్యాసంస్థల్లో ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తూ, విక్రయిస్తూ పట్టుబడితే యాజమాన్యాల పైన కూడా కేసులు పెడతామని హెచ్చరించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా శిల్పకళా వేదికలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి వచ్చిన వందల మంది విద్యార్థుల్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. "తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన రాష్ట్రం డ్రగ్స్ మహమ్మారికి బలవుతుండటం ఆలోచించాల్సిన విషయం. ఉద్యమాలకు వేదికైన తెలంగాణ ఇప్పుడు గంజాయికి వేదికైతే మనకు అవమానమో కాదో ఆలోచించాలి. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండానే ఈ వేదికపై ఉన్నవారమంతా ఈ స్థాయికి చేరుకున్నాం. రామ్ చరణ్ వాళ్ల నాన్న చిరంజీవి కూడా ఎన్నో

2 లో

## జగదాంబికా తల్లీ..
# అందుకో బోనం!



గోల్కొండ కోటలో అమ్మవారికి తొలి మొక్కులు

నగరంలో ఘనంగా ఆషాఢమాసం బోనాల వేడుక షురూ

పట్టువస్త్రాలు సమర్పించిన కొండా సురేఖ, పొన్నం, స్పీకర్

కార్వాన్, (సందేశం టైమ్స్) జూన్ 26: గోల్కొండ కోటలోని జగదాంబికా అమ్మవారికి తొలిబోనం దక్కింది! పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డీజే పాటలు, యువత నృత్యాలతో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన అషాఢమాస బోనాల జాతరకు గురువారం అట్టహాసంగా తెరలేచింది. గోల్కొండ కోటలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన వేడుక రాత్రి 11 గంటల వరకు జరిగింది.

2 లో

## 'శ్రీ శైలం' భద్రతపై రేవంత్, ఉత్తమ్‌కు నోటీసులు



2 లో

## సెప్టెంబరులో ప్రపంచ అయ్యప్ప భక్తులతో సభ



పతనంతిట్ట, (సందేశం టైమ్స్)జూన్ 26: శబరిమల చరిత్రలోనే తొలిసారి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తులతో పంపాబేస్ వద్ద సెప్టెంబరులో సభను ఏర్పాటు చేయనున్నట్లు కేరళ మంత్రి వీఎన్ వాసవన్ ప్రకటించారు. ఓనం వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, రాబోయే మండల, మకరవిళక్కు సీజన్ సందర్భంగా అయ్యప్ప భక్తులకు కావాల్సిన ఏర్పాట్లపై సమీక్షిస్తామ న్నారు. గురువారం ఆయన శబరిమలపై ఉన్నతాధికారులతో సమీక్ష తర్వాత మీడియాతో మాట్లాడుతూ సీఎం పినరయి విజయన్‌తోపాటు ప్రముఖులు ఈ సభలో పాల్గొంటారని వివరించారు.


# సీఎం రేవంత్... వెరీ గుడ్!

రైతుబంధు జమకు కేసీఆర్ 5 నెలలు తీసుకున్నడు.. రేవంత్.. 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేసిండు

కాంగ్రెస్ పాలనకు.. కేసీఆర్ పాలనకు ఉన్న తేడా ఇదీ.. ఖజానా కొల్లగొట్టి.. కాంగ్రెస్‌పై నిందలా?

నా ఫోన్ ట్యాప్ అవుతోందని పోలీసులు చెప్పారు.. ట్యాప్ చేసినా వాళ్లు చేసేది ఏమీ ఉండదని చెప్పా

లిక్కర్ డాన్ కవితకు వందల కోట్లు ఎలా వచ్చాయి?.. కేసీఆర్ ఇల్లు.. డ్రామా కంపెనీ అయింది: జగ్గారెడ్డి



హైదరాబాద్,(సందేశం టైమ్స్) జూన్ 26: "సీఎం రేవంత్‌రెడ్డి.. వెరీ గుడ్! ఇది మేము అంటున్నది కాదు. ప్రస్తుతం రాష్ట్రంలోని రైతులంతా అంటున్న మాట" అని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి వెల్లడించారు. నాడు రైతు బంధు నిధులు జమ చేయడానికి కేసీఆర్ ఐదు నెలల సమయం తీసుకుంటే.. సీఎం రేవంత్‌రెడ్డి కేవలం 9 రోజుల్లో రూ.9వేల కోట్ల రైతుభరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేసేశారన్నారు. కాంగ్రెస్ పాలనకు, కేసీఆర్ పాలనకు మధ్య ఉన్న తేడా ఇదన్నారు. గాంధీభవన్‌లో గురువారం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రైతులందరికీ.. రైతు భరోసా నిధులు ఒకే సారి వేయాలన్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి ఆలోచన.. సత్ఫలితాలు ఇచ్చిందన్నారు. కేసీఆర్ కుటుంబం.. రాష్ట్ర ఖజానాను దివాలా తీయించినా.. బాధ్యత గలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడిందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. రాహుల్, సోనియా, మల్లికార్జున ఖర్గే ఇచ్చిన హామీ మేరకు భూమి ఉన్న ప్రతి రైతు ఖాతాలో డబ్బులు వేసినట్లు తెలిపారు.

## కాళేశ్వరం రుణాల చెల్లింపుల్లో
# సర్కారు విఫలం

ఈనెల 28లోపు రూ.1,320 కోట్లు చెల్లించాలని ఆర్ఈసీ లేఖ

లేకుంటే.. దివాళాగా ప్రకటించే ప్రమాదం

రాష్ట్ర క్రెడిట్ రేటింగ్‌పైనా ప్రతికూల ప్రభావం

రేవంత్.. ఓ అవినీతి చక్రవర్తి: ఎమ్మెల్సీ కవిత

2 లో

# జగదాంబికా తల్లీ.. అందుకో బోనం!

దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ ప్రసాద్‌కుమార్ లంగర్‌హౌజ్‌లో తొట్టెలకు పూజలు చేసి జాతరను ప్రారంభించారు. ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

లాల్‌దర్వాజా ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గోల్కొండ జగదాంబిక అమ్మవారికి బంగారు బోనాన్ని సమర్పించారు సినీనటి, ఎమ్మెల్సీ విజయశాంతి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీజేపీ నాయకురాలు మాధవీలత నెత్తిన బోనాలతో కోటపైకి నడుచుకుంటూ వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మొదటిరోజు గోల్కొండ పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో కోటపైకి వెళ్లి అమ్మవారికి భక్తిప్రపత్తులతో మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం ప్రారంభమైన ఉత్సవాలు జూలై 24 వరకు జరుగుతాయి.

# మెడికల్ రీయింబర్స్ బిల్లులకు ఆమోదం

ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రభుత్వం ఒక ఆదర్శ కుటుంబంగా భావించి, వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఉద్యోగులు, అధికారుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, త్వరలోనే కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఆరోగ్య బీమా పథకం కూడా సిద్ధమవుతోందని ఆయన వివరించారు.

## కాళేశ్వరం రుణాల చెల్లింపుల్లో
# సర్కారు విఫలం



హైదరాబాద్, (సందేశం టైమ్స్) జూన్ 26: కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. గురువారం ఆమె తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్(కేఐపీసీఎల్), తెలంగాణ రాష్ట్ర జలవనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీఎసడబ్ల్యూఆర్ఐడీసీఎల్) పేరుతో తీసుకున్న రుణాలకు సంబంధించి రూ.1,393.65 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ఈసీ) రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని ఆమె వివరించారు. ఈ నెల 28లోపు ఆ బాకాయిలను చెల్లించాలని గడువు విధించిందని, లేని పక్షంలో దివాళా(నిరర్ధక రుణం)గా ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించినట్లు తెలిపారు.దీనివల్ల రాష్ట్ర రుణపరపతి, క్రెడిట్ రేటింగ్‌పైనా ప్రతికూల ప్రభావం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం రుణాల పునర్వ్యవస్థీకరణకు చేసిన విజ్ఞప్తిని ఆర్ఈసీ తిరస్కరించిందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకాలను ప్రచురించి, రాష్ట్రమంతటా పంచుతామన్నారు. గురువారం ఆమె తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. "రేవంత్ రెడ్డి కేవలం 18 నెలల్లోనే రూ.2లక్షల కోట్ల అప్పులు తెచ్చి, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి.. కమీషన్లు తీసుకున్నారు. కొత్తగా ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదు. పింఛన్లు పెంచడం లేదు. మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా.. అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లను ఏం చేశారు?" అని ఆమె ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబుపై మాట్లాడాలంటే భయపడుతున్నారు

2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్‌లో రేవంత్‌రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి కూడా పోలవరం – బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేయడం లేదు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే రేవంత్‌రెడ్డి భయపడుతున్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి.. గోదావరి నీళ్లను గిఫ్ట్ ప్యాక్‌గా ఇచ్చారు" అని ఆరోపించారు. ఆంధ్రా బిర్యానీ ఎట్లుంటదో గతంలోనే కేసీఆర్ చెప్పారని ఆమె గుర్తుచేశారు.

# 'శ్రీ శైలం' భద్రతపై రేవంత్, ఉత్తమ్‌కు నోటీసులు

హైదరాబాద్, (సందేశం టైమ్స్ జూన్ 26: శ్రీశైలం రిజర్వాయర్ భద్రతపై నిర్లక్ష్యాన్ని చూపినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్స్ లీగల్ నోటీసులు పంపింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, కృష్ణాబోర్డు చైర్మన్ అతుల్‌జైన్‌లకు కూడా నోటీసులు జారీ చేసిందిశ్రీశైలం ప్రాజెక్టును 19 లక్షల క్యూసెక్కుల వరద వెళ్లడానికి అనుగుణంగా డి జైన్ చేశారని, 2009 అక్టోబరు 2న 25.5 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో ప్రాజెక్టు కట్ట తీవ్రంగా దెబ్బతిందని ఫెడరేషన్ పేర్కొంది.

# డ్రగ్స్ కట్టడికి ఈగల్

కష్టాలు ఎదుర్కొన్నారు. కష్టకాలంలో వ్యసనాలకు బానిసలు కాలేదు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి వర్సిటీల వరకు విద్యార్థులు మత్తుపద్దారాలకు బానిసలు అవుతున్నారు" అన్నారు. పంజాబ్, హరియాణా ఒకప్పుడు దేశ రక్షణలో ముందు వరుసలో ఉండేవని, ఇప్పుడు అవి డ్రగ్స్‌తో నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా పేరు తెచ్చుకున్న హైదరాబాద్ డ్రగ్స్‌కు హబ్‌గా మారితే మనమంతా విఫలం అయినట్లేనని వ్యాఖ్యానించారు. "సౌత్ కొరియాలో హైదరాబాద్ జనాభా అంత ఉంటుంది.ఒలింపిక్స్‌లో వారికి 32 బంగారు పతకాలు వచ్చాయి. 30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఒక అమ్మాయికి 3 బంగారు పతకాలు వచ్చాయి. ఒక్క అమ్మాయితో 140 కోట్ల మంది పోటీ పడలేక పోతున్నాం. అందుకే స్పోర్ట్స్ యూనివర్సిటీ పాలసీ తెచ్చాం. విదేశాల నుంచి శిక్షకుల్ని తెప్పిస్తాం. విదేశాల క్రీడాకారులకు మెరుగైన శిక్షణకు హైదరాబాద్‌కు వచ్చే పరిస్థితి కల్పిస్తాం" అన్నారు. క్రీడల్లో రాణించే వారికి ఉద్యోగాల్లోనే కాకుండా రాజకీయాల్లో స్పెషల్ కోటా ఇస్తామని ప్రకటించారు. చరణ్ నా కళ్ల ముందు స్కూల్‌కు వెళ్లే వాడు. నేడు ఆర్ఆర్ఆర్‌తో దేశానికి గుర్తింపు తెచ్చారు. కఠోర శ్రమతోనే ఇది సాధ్యమైంది. యువత సినిమాల్లో పాత్రల్ని చూసి కాదు హీరోల నిజ జీవిత కష్టాన్ని ఆదర్శంగా తీసుకోవాలి" అని సీఎం సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు ఫీజులు చెల్లించి పాఠశాలలు, కళాశాలలకు పంపిస్తున్నారని, చదువు చెప్పడంతో బాధ్యత అయిపోయిందని యాజమాన్యాలు భావిస్తే కుదరదని ముఖ్యమంత్రి అన్నారు. విద్యా సంస్థల ఆవరణలో మత్తు పదార్థాల ఆనవాళ్లు దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెడతామని హెచ్చరించారు. మానసిక నిపుణుల్ని నియమించుకుని పిల్లల మానసిక స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గద్ద 20, 30 వేల అడుగుల ఎత్తు నుంచి నేలపై ఉన్న టార్గెట్‌ను నిశితంగా చూడగలదని, అడవుల్లో గంజాయి పండిచే వారిని సైతం గుర్తించే విధంగా తెలంగాణ డ్రగ్స్ నియంత్రణ సంస్థ ఈగల్‌కు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇదే విషయాన్ని ఆయన ట్విట్టర్‌లో కూడా పెట్టారు.

డ్రగ్స్ తీసుకుంటే బహిష్కరణ: దిల్‌రాజు

డ్రగ్స్ తీసుకునే వారిని బహిష్కరించాలని మళయాళ సినీ పరిశ్రమ మంచి నిర్ణయం తీసుకుందని దిల్ రాజు ప్రశంసించారు. తెలంగాణలోనూ ఇక్కడి వారితో చర్చించి బహిష్కరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.కూడా దేశాన్ని నిర్వీర్యం చేయగలరని చెప్పారు. రాష్ట్రంలో నిషేధిత మత్తు పదార్థాల కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పోలీసు ఉన్నతాధికారి సందీప్ శాండిల్య అన్నారు. టీజీ న్యాబ్‌లో సమర్థులైన అధికారులు,ఇప్పుడు అలాంటి వాటిల్లో మత్తు పదార్థాలు కలిపి అమ్ముతున్నట్లు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. స్కూల్స్ వద్ద ఐస్‌క్రీమ్స్, చాక్లెట్స్‌లో ఏమిస్తున్నారో తెలియట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మంచి స్నేహితులు, మంచి మార్కులు, కుటుంబంతో గడిపే సమయంలో వచ్చే హై(కిక్కు) ఎంతో బాగుంటుందని విదార్థులకు సూచించారు.

రేవంత్ సిగరెట్ కాల్చడు, బీరు తాగడు: ఎంపీ కొండా

సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు ఎప్పుడు సిగరెట్ కాల్చలేదని, బీరు కూడా తాగలేదని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆయనకు ఆనందం కలిగించే అంశం ఫుట్‌బాల్ అని చెప్పారు. డ్రగ్స్ తీసుకునే వారు అన్నీ తెలిసే తీసుకుంటారన్నారు. యువత ఆనందం కోసం భువనగిరి కొండ ఎక్కాలి, కయాకింగ్ చేయాలి, క్రీడలు నేర్చుకోవాలి, నటన నేర్చుకోవాలని సూచించారు. నషా ముక్త్ భారత్‌కు కేంద్రంలో ప్రధానమంత్రి రూ.400 కోట్లు ఖర్చు చేస్తే ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నారని కొండా ప్రశంసించారు. సిబ్బందితోపాటు అత్యాధునిక ల్యాబ్ పరికరాలు ఉన్నాయని చెప్పారు. చిన్న వెంట్రుక దొరికినా ఒక వ్యక్తి డ్రగ్స్ ఉపయోగించాడో లేదో సాంకేతికంగా నిరూపించగలమని తెలిపారు. డీజీపీ జితేందర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హోంశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, పుల్లెల గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించే షార్ట్ ఫిల్మ్, పాటను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులు అందించారు. అనంతరం పోలీసుల ఆయుధాలు, ఇతర పరికరాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు.

పిల్లల్ని బయటకు పంపాలంటేనే భయం: రామ్‌చరణ్

పరిస్థితులు చూస్తుంటే పిల్లల్ని బయటకు పంపించాలంటేనే భయంగా ఉంటుందని హీరో రామ్‌చరణ్ అన్నారు. కాలేజీ విద్యార్థిగా ఉన్నపుడు ఇలాంటి అవగాహనా కార్యక్రమాలకు వెళ్లేవాడినని గుర్తు చేసుకున్నారు. చిన్నప్పుడు స్కూల్ బయట గోలీసోడా, లాలీపాప్ కొనుక్కుని తినేవాడినని,

ఒక్కసారి వెళ్తే అంతే: విజయ్ దేవరకొండ

స్నేహితులు ఏం కాదులే అని చెప్పారని ఒక్కసారే కదా అని మత్తు పదార్థాలు తీసుకుంటే ఇక అంతేనని హీరో విజయ్ దేవరకొండ అన్నారు. ఒక్కసారి ట్రై చేయమని చెప్పి అలవాటు చేయించే బ్యాచులు ఉన్నాయని పోలీసలు గుర్తించారని చెప్పారు. తనకు జిమ్ చేసినపుడు, డబ్బులు సంపాదించినపుడు, ఖర్చు పెట్టినపుడు, ఒకరికి ఇచ్చినపుడు, నచ్చిన పని చేసి సక్సెస్ అయినప్పుడు మంచి హై వస్తదని అన్నారు. కుటుంబంతో ఎక్కువ సమయం గడపడం వల్ల

# ఐఎస్ఎస్‌లోకి శుభాన్షు

**ఆ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా చరిత్ర**

**ఐఎస్ఎస్‌తో అనుసంధానమైన గ్రేస్**

**కొత్తగా వచ్చిన నలుగురికి స్వాగతం పలికిన ఏడుగురు వ్యోమగాములు**

**త్రివర్ణ పతాకంతోపాటు మీ ప్రేమ కూడా నాతో ఉంది**

**అంతరిక్షం నుంచి భూమి అద్భుతం**

**భారరహిత స్థితిలో అంతా కొత్తగానే..**

**శిశువులా నేర్చుకుంటున్నా**

**వీడియో లింక్ ద్వారా శుభాన్షు శుక్లా**

న్యూఢిల్లీ, (సందేశం టైమ్స్) జూన్ 26: భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు గురువారం సాయంత్రం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎసఎస్)లోకి ప్రవేశించారు. వారికి ఐఎస్ఎస్‌లోని ఏడుగురు వ్యోమగాములు సాదరంగా స్వాగతం పలికారు. అంతరిక్షం నుంచి భూమిని చూసే అరుదైన అవకాశం తనకు లభించటంపై శుభాన్షు హర్షం వ్యక్తం చేశారు. తాను ఊహించుకున్న దానికన్నా గొప్పగా ఉందన్నారు. బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయల్దేరిన గ్రేస్.. 28 గంటల అనంతరం గురువారం సాయంత్రం 4.01 గంటలకు ఐఎసఎసను చేరుకుంది. ఆ తర్వాత ఐఎసఎస్‌తో 12 జతల హుక్స్ ద్వారా అనుసంధానమయ్యే ప్రక్రియ మొదలైంది. ఐఎస్ఎస్‌కు గ్రేస్‌కు మధ్య సమాచార, విద్యుత్ లింకులు విజయవంతంగా ఏర్పాటయ్యాయి. దీనికి రెండు గంటల సమయం పట్టింది. గ్రేస్‌లోని వ్యోమగాములు నలుగురు ఐఎసఎసలోకి వెళ్లారు. తద్వారా ఐఎసఎసలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. శుభాన్షుకు మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ 634వ బాడ్జి ఇచ్చారు. రోదసిలో ప్రయాణించిన 634వ వ్యోమగామి అని ఈ బ్యాడ్జి అర్థం. 'భారత అంతరిక్ష పరిశోధనల్లో ఇదొక కొత్త అధ్యాయం. మీతో మాట్లాడుతూ ఉంటా. నాతో త్రివర్ణ పతాకం ఉంది. మీ అందరి ప్రేమనూ నేను వెంట తీసుకొచ్చా. రాబోయే 14 రోజులూ శాస్త్ర పరిశోధనల పరంగా చాలా ఆసక్తికరంగా ఉండనున్నాయి' అని శుభాన్షు పేర్కొన్నారు. అమెరికాకు చెందిన స్పేస్ ఎక్స్ అనే ప్రైవేటు సంస్థ చేపట్టిన ఈ ప్రయోగానికి శుభాన్షు.. మిషన్ పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. సీనియర్ వ్యోమగామి పెగ్గీ విట్సన్ మిషన్ కమాండర్‌గా ఉన్నారు. కాగా, ఐఎసఎసలో ఇప్పటికే ఏడుగురు వ్యోమగాములున్నారు. తాజాగా, వారికి మరో నలుగురు అదనంగా చేరారు.

# కురిసింది వాన



- జలమయమైన జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి
- ఏలూరు జిల్లాలో భారీ వర్షం
- పల్లపు ప్రాంతాలు జలమయం
- వరికి మేలు.. ఆక్వా గుభేలు

ఏలూరు (సందేశం టైమ్స్) జూన్ 26: జిల్లాలో మధ్యాహ్నం నుంచి జోరు వాన కరుసింది. ఈదురు గాలులు, ఉరుములు, పిడుగులలో కూడిన భారీ వర్షాలు పలు చోట్ల కురిశాయి. వర్షాలతో వరి నారుమడు లు, నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆక్వా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరపిలేని వర్షంతో జనజీవనం స్థంభించింది. రహదారులు చిత్తడిగా తయారయ్యాయి. ఏలూరు నగరంతోపాటు జంగారెడ్డిగూ డెం, నూజివీడు, చింతలపూడి పట్టణాలు, మండల కేంద్రాలలో ప్రధాన రహదారులపై జనసంచారం తగ్గింది. ఏలూరు నగరంలో డ్రెయిన్లలో నీరు రహదారులపై చేరడంతో నగర ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో మధ్యాహ్నం నుంచి కుండపోతగా వర్షం పడింది. బుట్టాయగూడెం మండలం లో చెరువులు, వాగులు, పంట కాల్వలు, పొలాల్లో వర్షపు నీరు చేరింది. జంగారెడ్డిగూడెం పట్టణంలో లోతట్టు ప్రాం తాలు జలమయం అయ్యాయి. డ్రెయినేజీలు పొంగి ఇళ్లు, దుకాణాల్లో వర్షపు నీరు చేరింది. ఊర చెరువు ప్రాంతంలో ప్రధాన రోడ్డుపై మోకాలి లోతు నిలిచింది. గాంధీ బొమ్మ సెంటర్, ఏలూరు, శ్రీనివాసపురం, అశ్వారావుపేట రహదా రులపై భారీ గుంతలు వర్షంతో గోతులన్నీ నిండిపోయి వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారు. జీలుగుమి ల్లిలో జోరు వానతో చెరువు ఆయకట్టు రైతులు వరి సాగు ముమ్మరం చేశారు. పెదపాడు మండలంలో తెలవారు జాము నుంచి వర్షం, జల్లులు పడుతూనే ఉన్నాయి. ఉదయం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

# వికలాంగుల చదరంగం పోటీలు ప్రారంభం



విజయనగరం (సందేశం టైమ్స్) జూన్ 26: జాతీయస్థాయి వికలాంగుల చదరంగం పోటీలు స్థానిక మెసానిక్ టెంపుల్ హాల్లో ప్రారంభమయ్యాయి. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిధి విజయలక్ష్మి గజపతిరాజు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలు విజయనగరంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పోటీలకు వచ్చిన క్రీడాకారులను ఆమె అభినందించారు. వికలాంగులు ఎందులోనూ తీసిపోరు దేనినైనా సాధించగలరనే నమ్మకాన్ని మీరంతా కల్పించారన్నారు. మానసిక దైర్యం ఉంటే దేనినైనా సాధించగలమన్నారు. క్రీడా స్ఫూర్తితో ఆడి అంతర్జాతీయ పోటీలకు వెళ్లి పథకాలు తెచ్చి దేశ ప్రతిష్టను ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. చదరంగం అసోసియేషన్ కార్యదర్శి జ్వాలాముఖి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 150 మంది వికలాంగ క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారు అంతర్జాతీయ పోటీలకు వెళ్లనున్నారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు కొత్త బైక్‌లు



ఏలూరు(సందేశం టైమ్స్) జూన్ 26: జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రభుత్వం కొత్తగా 17 బుల్లెట్ వాహనాలు అందించింది. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన, డ్రోన్ల సహాయంతో రహదారి ప్రమాదాల నివా రణ, ట్రాఫిక్ నియంత్రణకు ద్విచక్ర వాహనాలు రావడం ముందడుగని ఎస్పీ కేపీఎస్ కిశోర్ అన్నారు. కొత్త ద్విచక్ర వాహనాలను ఎస్పీ కిశోర్ జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద బుధవారం ప్రారంభించారు. స్వయంగా ఆయన బుల్లెట్ వాహనాన్ని నడిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాకు ప్రత్యేకంగా హైటెక్ బైక్‌లను కేటాయించారని, 112 డయల్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణం పోలీసులు హాజరవడానికి ఈ వాహనాలు ఉపయోగపడతాయ న్నారు. డ్రోన్ల పర్యవేక్షణ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు నివారించడం, అసాంఘిక కార్యకలాపాల నివారణకు డ్రోన్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రాత్రివేళ గస్తీ పోలీసులు చిన్న వీధులలో కూడా సులభంగా వెళ్లడానికి ఈ బైక్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ వాహనాలకు కెమెరాలు, టెక్నాలజీ సపోర్టు ఉండడం ద్వారా ఆధారాలు సేకరించడానికి వీలవుతుందన్నారు. ప్రమాద స్థితిలో బాధితులకు రక్షణ కల్పించేందుకు సత్వర చర్యలు కల్పించేందుకు వీలుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు, డీటీసీ డీఎస్పీ ప్రసాద్, ఎఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు, ఎఆర్ఆర్ఐ పవన్‌కుమార్, డీసీఆర్బీ అబీబ్ బాషా, సీఐ కోటేశ్వరరావు, పలువురు పాల్గొన్నారు.

# పాఠశాల విలీనంపై ఆందోళన



ఎస్.యానం పెదపేట(సందేశం టైమ్స్) జూన్ 26: ప్రాథమిక పాఠశాల విలీనంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. తమ పిల్లలకు భద్రత కల్పించాలని 3, 4, 5 తరగతులు పెదపేట పాఠశాలలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మూడు రోజుల క్రితం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. దీంతో విద్యాశాఖ అధికారులు విద్యార్థులను శ్రీరాం నగర్ పాఠశాలకు పంపించ కుండా దగ్గరలో ఉన్న జడ్పి ఉన్నత పాఠశాలలో కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో టిసిలు తీసుకున్న విద్యార్థులను శ్రీరాం నగర్ పాఠశాలకు వెళ్లాలని చెప్పడంతో విద్యా ర్థుల తల్లిదండ్రులు పెదపేట పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పేద విద్యార్థుల జీవితాలతో విద్యాశాఖ అధికారులు చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్ల లను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే ఇన్ని ఇబ్బం దులకు గురి చేస్తారా? అని ప్రశ్నించారు. ఈ సం దర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రావు ఎంఇఒతో ఫోన్‌లో మాట్లాడారు. దగ్గరలో ఉన్న హైస్కూల్‌లోనే తరగతులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆందోళనలో పిఎంసి ఛైర్మన్ బూల ప్రసాద్‌బాబు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వీరయ్య హత్య కేసు నిందితుడి ఇంట్లో పోలీసుల తనిఖీలు

## సాంబశివరావు ఇంట్లో తనిఖీలు చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు



నాగులుప్పలపాడు,(సందేశం టైమ్స్) జూన్ 26: టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసులోని నిందితుడైన అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన ఆళ్ల సాంబశివరావు(సిద్ధాంతి) ఇంట్లో ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తనిఖీలు చేపట్టారు. వీరయ్యచౌదరి హత్య కేసు దర్యాప్తులో భాగంగా సదరు కేసులోని పలువురు నిందితులకు, ఆళ్ల సాంబశివరావుకు మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలు, బ్యాంక్ చెక్‌లు, ఖాతా వివరాలు, ప్రామిసరీ నోట్లు, పలు కీలకమైన పత్రాలను డీఎస్పీ పరిశీలించారు. ఆ కేసులో ప్రధాన సూత్రధారిగా పోలీసులు భావిస్తున్న అదే గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, సిద్ధాంతి మేనల్లుడైన ముప్పా సురేష్ కుటుంబ సభ్యులను సైతం డీఎస్పీ విచారించారు. ఆయన వెంట ఎస్ఐ రజియాసుల్తానా, సంతనూతలపాడు ఎస్ఐ అజయ్‌బాబు ఉన్నారు.

# బడిబస్సు భద్రమేనా?




- ఆటోమేటిక్ టెస్టింగ్ విధానం అమలు
- యంత్రాలతో పూర్తిగా తనిఖీ
- ఫిట్‌నెస్ లేకుంటే పక్కకే..
- జిల్లాలో కాలంచెల్లిన బస్సులే అధికం

కాశీబుగ్గ, (సందేశం టైమ్స్) జూన్ 26:గతంలో మాదిరిగా ఇష్టారాజ్యంగా స్కూల్ బస్సులు తిప్పుతామంటే కుదరదు. కచ్చితంగా వాటికి సామర్థ్య పరీక్షలు నిర్వహించాల్సిందే. అది కూడా మాన్యువల్‌గా కాదు. ఆటోమేటిక్ టెస్టింగ్ విధానంలో తనిఖీ చేసి ధ్రువీకరణ పత్రం ఇవ్వనున్నారు. శ్రీకాకుళం నగరంలోని సింహద్వారం వద్ద ఉన్న ఓ ప్రైవేటు ఏజెన్సీకి రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధ్యతను అప్పగించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ విధానం తప్పనిసరి చేశారు. మానవ తప్పిదాలకు, అక్రమాలకు అవకాశం ఇవ్వకుండా ఆటోమేటిక్ టెస్టింగ్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చినట్టు రవాణా, విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ విధానంతో బడి బస్సు భద్రమేనా? లేదా? అనేది పక్కాగా తేలనుంది.

567 బస్సుల్లో ఎన్ని ఫిట్? సాధారణంగా ప్రైవేటు విద్యాసంస్థలే బస్సులు నడుపుతుంటాయి. జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు 398, జూనియర్ కాలేజీలు 71, డిగ్రీ కాలేజీలు 85, ఇంజనీరింగ్ కాలేజీలు 3, మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఒక్కొక్కటి ఉన్నాయి. వీటి పరిధిలో 567 బస్సులు నడుస్తున్నాయి. వీటికి ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి. అయితే కొత్తగా ఆటోమేటిక్ టెస్టింగ్ విధానంతో ఎన్ని బస్సులు తమ సమర్థత నిరూపించుకుంటాయో చూడాలి. జిల్లాలో గత ఆరేళ్లుగా బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు తూతూమంత్రంగా జరిపినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఏటా ఏప్రిల్‌లో విద్యాసంస్థలకు సెలవులు ఇస్తారు. మే 15 నాటికి స్కూల్ బస్సులకు ఇచ్చే ఫిట్‌నెస్ ధ్రువీకరణపత్రం గడువు ముగుస్తుంది. పాఠశాలలు తెరిచే సమయానికి సామర్థ్య పరీక్షలు పూర్తిచేయాలి. వాస్తవానికి సురక్షితమైన, కండీషన్‌లో ఉన్న బస్సులనే వినియోగించాలి. 15 ఏళ్లు దాటిన బస్సులను అస్సలు వినియోగించకూడదు. కానీ, కొన్ని పాఠశాలలు పాత బస్సులకు రంగులు వేసి నడుపుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. దానికి చెక్ చెబుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కొత్త తనిఖీ విధానాన్ని తెరపైకి తెచ్చింది. యంత్రాల సాయంతో సామర్థ్యాన్ని తనిఖీ చేస్తారు.

# యువకుడి హత్య కేసులో ఇద్దరు అరెస్ట్



తెలంగాణ ((సందేశం టైమ్స్) జూన్ 26: మర్రిపూడిలోని కొండవద్ద ఈనెల 18వ తేదీన హత్యకు గురైన ఎమ్మార్వో కార్యాలయ ఉద్యోగి కొల్లా రాజశేఖర్ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని కనిగిరి డీఎస్పీ సాయ ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. మర్రిపూడిలోని పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హతుడు రాజశేఖర్‌కు పొదిలి విశ్వనాథపురానికి చెందిన జగన్నాథం జయసింహాతో స్వలింగ సంపర్క సంబంధాలు గత ఒకటిన్నర సంవత్సర కాలం కిందట కొనసాగాయి. ఈనేపథ్యంలో జయసింహ పొదిలిలో జరిగిన ఒక ఫంక్షన్‌లో రాజశేఖర్‌కు తారసపడ్డాడు. తన సంబంధాన్ని తిరిగి కొనసాగించాలని రాజశేఖర్‌ను ఒత్తిడి చేశాడు. రాజశేఖర్ అంగీకరించకపోవడమే కాకుండా తనపై ఒత్తిడి తెస్తే గే అనే విషయాన్ని నలుగురితో చెప్పి వివాహం కాకుండా చేస్తానని రాజశేఖర్ బెదిరించాడు. దీంతో జయసింహ రాజశేఖర్‌పై కక్ష పెంచుకున్నాడు. ఇదే సందర్భంలో జయసింహాతో ఈ కేసులో ఏ2 నిందితురాలిగా ఉన్న పల్లా అనూషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. ఈ నేపథ్యంలో కారులో నిందితులిద్దరూ కలిసి రాజశేఖర్‌ను పిలిపించుకున్నారు. ద్విచక్రవాహనంపై ఒంటరిగా వెళ్లిన రాజశేఖర్‌ను నిందితులు ఇద్దరూ కారుతో పలుమార్లు ఢీకొట్టి తొక్కి చంపారు. నిందితులిద్దరినీ వీరిద్దరినీ కొండ సమీపంలో అరెస్ట్ చేశారు. కారును సీజ్ చేశామన్నారు. ముద్దాయిలను కోర్టుకు హాజరు పరుస్తామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో కొండపి సీఐ సోమశేఖర్, ఎస్సై రమేషబాబు పాల్గొన్నారు.

# గంజాయితో దొరికారు



- గంజాయి ప్యాకెట్లను చూపిస్తున్న సీపీ
- నగరంలో తమిళనాడుకు చెందిన బ్యాచ్ అరెస్టు
- ప్రత్యేక వాహనం.. అందులో పెద్దపెద్ద బాక్సులు
- వాటిలో గంజాయి.. కనిపించకుండా థర్మాకోల్ బాక్సులు
- తెలివిగా రవాణా చేస్తున్న ఇద్దరిని పట్టుకున్న ఖాకీలు
- రెండు వ్యానుల్లో 200 కిలోల గంజాయి స్వాధీనం

తెలంగాణ(సందేశం టైమ్స్) జూన్ 26 : అండి నాగరాజు.. విశాఖపట్నం జిల్లా తగరపువలస ప్రాంతానికి చెందినవాడు. పుట్టి పెరిగిందంతా కోయంబత్తూరు. తర్వాత తగరపువలస వచ్చి తినుబండారాల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అనబలగన్ సిగ్రసు.. తమిళనాడులోని కక్కి సింగయన్ పట్టి గ్రామం. వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఏవోబీ సరిహద్దుల నుంచి తీసుకెళ్లిన గంజాయికి కోయంబత్తూరు చుట్టుపక్కల మంచి డిమాండ్ ఉందని వీరు గుర్తించారు. సిగ్రసు ఏదైనా సరుకును ఉత్తరాంధ్రకు తీసుకొచ్చినప్పుడు నాగరాజును కలుస్తుండేవాడు. తమిళనాడులో గంజాయికి ఉన్న డిమాండ్ గురించి తెలుసుకున్నాడు. దీంతో ఉత్తరాంధ్ర చుట్టుపక్కల ఎక్కడెక్కడ గంజాయి సాగవుతుందో తెలుసుకుని, విక్రయించే ముఠాలతో పరిచయాలు పెంచుకున్నారు. ఏవోబీ సరిహద్దుల నుంచి గంజాయిని కొని తమిళనాడుకు తరలించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా భారీగా ఆదాయాన్ని ఆర్జించవచ్చని భావించారు.నాగరాజు, సిగ్రసు కొన్నాళ్లుగా ఏవోబీ సరిహద్దుల నుంచి గంజాయిని ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నారు. తర్వాత గంజాయి కోసం ప్రత్యేకంగా ఒక గూడ్స్ వ్యాన్‌కు మార్పులు చేర్పులు చేయించారు. ట్రక్ అడుగు భాగాన్ని చిన్నచిన్న గదులుగా, గంజాయి ప్యాకెట్లను పెట్టే అరలుగా చేయించారు. గంజాయిని రెండు కిలోల చొప్పున ప్యాకెట్లుగా తయారు చేశారు. వాటిని ఈ అరల్లో అమర్చారు. జాతీయ రహదారిపై కానీ, అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద కానీ పోలీసులు ఆపి తనిఖీ చేసినప్పుడు అనుమానం రాకుండా ఆ అరలపై థర్మాకోల్ ఐస్‌బాక్సులను ఏర్పాటు చేశారు. వాటిలో మత్స్యసంపద ఉన్నట్టుగా చూపించేవారు. ఈవిధంగా కొన్నాళ్ల నుంచి గంజాయిని తరలిస్తున్నారు. వీరిద్దరూ లోగడ పోలీసులకు చిక్కిన సందర్భాలు ఉన్నాయి. ఇద్దరి పైనా పాత కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. సిగ్రసుపై మంగళగిరి పీఎస్‌లో, నాగరాజుపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో కేసులు నమోదైనట్టు చెబుతున్నారు. నాగరాజు, సిగ్రసు రెండు వేర్వేరు వాహనాల్లో గంజాయిని తరలిస్తూ ఈగల్ బృందాలకు విజయవాడలో పట్టుబడ్డారు. సిగ్రసు నడుపుతున్న వ్యాన్‌లో 100 కిలోలు, నాగరాజు నడుపుతున్న కారులో మరో 100 కిలోల గంజాయిని గీతానగర్ కట్ట సర్వీసు రోడ్డులో నిర్వహించిన తనిఖీల్లో పట్టుకున్నారు. ఏవోబీలో కిలో గంజాయిని రూ.3 వేల నుంచి రూ.4 వేలకు కొంటున్నారు. దాన్ని తమిళనాడులో రూ.10 వేలకు విక్రయిస్తున్నారని గుర్తించారు. వారిని గురువారం కోర్టులో హాజరుపరుస్తారు. తర్వాత ఈ ఇద్దరు నిందితులను కస్టడీకి తీసుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. ఈ గంజాయి తరలింపుపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు.


# విద్యుత బిల్లులు కట్టించుకునే వారు లేరా?



తెలంగాణ (సందేశం టైమ్స్)జూన్ 26: ప్రతినెలా 18వ తేదీ లోగా విద్యుత బిల్లులు చెల్లించాలని విద్యుత శాఖ అధికారులు చెబుతున్నారని అయితే ముదిగుబ్బలో విద్యుత బిల్లలు కట్టించుకునేవారు లేకపోవడంతో ఇబ్బం దులు పడుతున్నామని గృహ వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. పలు వురు వినియోగదారులు కూడా విద్యుత సబ్‌స్టేషన వద్ద వేచి చూసి వెనుదిరిగి పోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాము ప్రతి నెల విద్యుత బిల్లులు చెల్లించేందుకు కార్యా లయం వద్దకు వస్తున్నామని తెలిపారు. కార్యాలయం వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు విద్యుత బిల్లులు స్వీకరించాల్సి ఉందన్నారు. అయితే ఇక్కడ డబ్బులు కట్టించుకునేవారు లేకపోవడంతో రోజూ వేచి చూసి వెనుదిరగాల్సి వస్తోందన్నారు. ఈ నెల కట్టకపోతే మరుసటి నెలలో అదనంగా రూ. 100 బిల్లులో వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒక నెల బిల్లు సకాలంలో చెల్లించకపోతే విద్యుత కనెక్షన తొలగి స్తారని వివరించారు. విద్యుత శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యుత బిల్లులో అదనంగా వచ్చే వంద రూపాయలు ఎవరు చెల్లిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు చేప ట్టి సకాలంలో విద్యుత బిల్లుల స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై ట్రాన్స కో ఏఈ శివతేజను వివరణ కోరగా... పర్మనెంట్ విద్యుత ఆర్సీ లేకపోవడంతో విద్యుత బిల్లులు కట్టించుకునే సమస్య తలెత్తుతోందన్నారు. సమస్యను సంబంధిత అధి కారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. పర్మనెంట్ ఆర్సీని ఏర్పాటుచేస్తే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

# వసతుల్లేని ప్రభుత్వ బడులు

## నీరు, మురుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు



తెలంగాణ (సందేశం టైమ్స్) జూన్ 26: ప్రైవేటు బడుల కంటే ప్రభుత్వ బడులు మిన్నగా ఉండా లని గత వైసీపీ ప్ర భుత్వం నాడు–నేడు ప నులు చేపట్టింది. రూ. కోట్లు వెచ్చించి పాఠ శాల భవనాలు నిర్మించి నా, నీటి వసతి లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రు. మరుగు దొడ్లు నిరుపయోగంగా మారాయి. మండలంలో ఏడు జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలు, ఆరు ప్రాథమికోన్నత, 40 ప్రాథమిక పాఠశాలలు ఉన్నా యి. అలాగే ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాల, అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఉన్నాయి ఇందులో నల్లమాడ, రెడ్డిపల్లి, పాత బత్తలపల్లి, సి. బండవాండ్లపల్లి, ఎర్రవంకపల్లి, దొన్నికోట, కురమాలల్లో జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలన్నింటిలో పాఠశాల భవనాలు బాగా ఉన్నాయే కానీ, అరకొర నీటితో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. నీరు ఉ న్నా మరుగుదొడ్లు, మూత్రశాలలకు కొన్ని పాఠశాలలో సరిపడే పైపులైన ఏర్పాటు చేయలేదు. మరి కొన్నిపాఠశాలలో పైపులైన్లు ఉ న్నా నీరు అరకొరగా ఉంది. నీటి సమస్యతో అధిక శాతం పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నా నిరుపయోగంగా మారాయి.

# 12మంది విద్యార్థులకు 100 శాతం స్కాలర్‌షిప్



తెలంగాణ (సందేశం టైమ్స్) జూన్ 26: తాడిపత్రి ప్రాంతానికి చెందిన 12 మంది నిరుపేద విద్యార్థులకు అర్జాస్ స్టీల్ పరిశ్రమ వందశాతం స్కాలర్‌షిప్ అందిస్తున్నట్లు సీఈఓ పసుపులేటి ఆనంద్ తెలిపారు. పరిశ్రమ ఆవరణంలో ఆయన మాట్లాడుతూ.. ప్రవేశపరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా ఈ విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. వీరు కర్ణాటకలోని సండూర్ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు సంవత్సరాల పాటు రెసిడెన్షియల్ విద్యను పొందుతారన్నారు. ఆ కళాశాలలో ప్రవేశపత్రాలను ఆ విద్యార్థులకు ఎంఈఓ నాగరాజు అందజేశారు. కార్యక్రమంలో ప్లాంట్ ఉద్యోగులు ఠాకూర్, నరేందర్, దేవరాజ్ పాల్గొన్నారు.

# ఒకరి సొమ్ము మరొకరి ఖాతాలోకి..

**పాగోడుకు చెందిన లీలాప్రసాద్‌కు 'తల్లికి వందనం' సొమ్మును అందజేస్తున్న సచివాలయ ఉద్యోగి**
**'తల్లికివందనం'లో లోటుపాట్లు**
**దిద్దుబాటు చర్యలు చేపడుతున్న అధికారులు**
**అసలైన లబ్ధిదారులకు నగదు అందజేస్తున్న వైనం**



తెలంగాణ (సందేశం టైమ్స్)జూన్ 26: ముద్దాడపేటకు చెంది న ముద్దాడ పెంటమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కానీ, తల్లికి వందన పథకం కింద ముగ్గురు పిల్లలకు సంబంధించిన డబ్బులు రూ.39వేలు ఆమె బ్యాంకు ఖాతాకు జమయ్యాయి. జలుమూరు మండలం పాగోడు గ్రామానికి చెందిన నేతింటి లీలా ప్రసాద్‌కు చెందిన ఆధార్ నెంబర్‌ను పాఠశాలలో తప్పుగా నమోదు చేయడంతో ఆ బాలుడికి చెందిన 'తల్లికివందనం' సొమ్ము పెంటమ్మ ఖాతాలో జమైనట్లు అధికారులు గుర్తించారు. దీంతో పెంటమ్మ నుంచి రూ.13 వేలు తీసుకొని లీలా ప్రసాద్‌కు అందించారు. – గెడ్డవానిపేటకు చెందిన రావాడ లక్ష్మికి ఇద్దరు పిల్లలు. కానీ ఆమె బ్యాంకు ఖాతాలో ముగ్గురు పిల్లలకు చెందిన 'తల్లికి వందనం' నగదు జమ అయింది. బసివలస గ్రామానికి చెందిన చల్ల హేమశ్రీకి చెందిన రూ.13వేలు లక్ష్మి ఖాతాలో జమైనట్లు అధికారులు గుర్తించారు. ఇలాంటి పరిస్థితి జిల్లాలో చాలాచోట్ల నెలకొంది. ఆ వివరాలను అధికారులు ఆరా తీసి అసలైన తల్లుల ఖాతాలకు నగదు సర్దుబాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన తల్లికి వందనం పథకం డబ్బులు ఒకరి ఖాతాకు బదులు మరొకరి ఖాతాకు జమైన ఘటనలు జిల్లాలో వెలుగుచూస్తున్నాయి. పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ నెంబరును తప్పుగా నమోదు చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. అసలైన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమైనట్లు సచివాలయాల రికార్డుల్లో చూపిస్తున్నా ఆ డబ్బులు మాత్రం వారి అకౌంట్లలో పడలేదు. దీంతో సంబంధిత తల్లులు ఆందోళనకు గురికావడంతో అధికారులు ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకొని దిద్దుబాటు చర్యలు చేపడుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సమయంలో తల్లులు ఆధార్ సీడింగ్ చేసేటప్పుడు నెంబర్లు తప్పుగా నమోదు చేయడం, బ్యాంకుల్లో కూడా ఆధార్ నెంబర్లు తప్పుడు సీడింగ్ కావడం వల్ల ఒకరి డబ్బులు మరొకరి ఖాతాలకు జమైయ్యాయని అధికారులు చెబుతున్నారు.

# పారిశుధ్యం మెరుగుపరచాలి

తెలంగాణ(సందేశం టైమ్స్)జూన్ 26: గ్రామస్థాయిలో పారిశుధ్యాన్ని ఎప్పటికప్పుడు మెరు గుపర్చాల్సిందేనని జడ్పీఈ సీఈవో ఎల్ఎల్ శ్రీధర్‌రాజా అన్నారు. బొరివంక, ఇద్దివానిపాలెం గ్రామాలను బుధవారం ఆయన సందర్శించారు. ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ కాల్స్‌పై ఈ గ్రామాల నుంచి పారిశుధ్యంపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. పంచాయతీలకు ఇచ్చిన తోపుడుబండ్లు ద్వారా ఇంటింటా చెత్తను సేకరించి చెత్త కేంద్రాలకు తరలించాలన్నారు. తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల కార్యదర్శులను ఆదేశించారు. ఈయన వెంట ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ అబ్దుల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలావుంటే ఐవీఆర్ కాల్స్‌పై డీపీవో భారతిసౌజన్య రెండురోజుల కిందట పర్యటించి పారిశుధ్య పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006